APTEL /25/A2478

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 58 గుంటూరు, శనివారం 08- 11 - 2025 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు


కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


# రైతుల హక్కుల కోసం

## పోరాడిన వ్యక్తి ఎన్జీ రంగా



**అమరావతి, నవంబర్ 07 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** ఆచార్య ఎన్జీ రంగా కేవలం 33 ఏళ్ల వయసులో ఆంధ్రా రైతాంగ ఉద్యమాన్ని ముందుకు నడిపించారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనియాడారు. రైతులకు శిక్షణా పాఠశాల పెట్టి శిక్షణ అందించారని ఉద్ఘాటించారు. ఓవైపు దేశం కోసం మరో వైపు రైతుల కోసం ఆచార్య ఎన్జీ రంగా పోరాడారని నొక్కిచెప్పారు. ఆర్థిక శాస్త్రంలో నైపుణ్యత సాధించిన రంగా.. మహాత్మాగాంధీ పిలుపుతో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని నొక్కిచెప్పారు. సైమన్ కమిషన్ గో బ్యాక్, క్విట్ ఇండియా ఉద్యమంలో ఆచార్య ఎన్జీ రంగా పాల్గొన్నారని కీర్తించారు సీఎం చంద్రబాబు. ఆచార్య ఎన్జీ రంగా పార్లమెంట్‌లో ఉన్నంత కాలం రైతులు సుభిక్షంగా ఉంటారని జవహర్ లాల్ నెహ్రూ వంటి వారు చెప్పారని ఉద్ఘాటించారు. ఆచార్య ఎన్జీ రంగా చేసిన పోరాటాలకు పద్మ విభూషణ్‌తో పాటు ఎన్నో అవార్డులు వచ్చాయని కీర్తించారు. తాను మొదటిసారి సీఎం కాగానే వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఆచార్య ఎన్జీ రంగా పేరు పెట్టానని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత యూనివర్సిటీ పేరు మార్చారని తెలిపారు. దీంతో ఏపీలో రంగా పేరిట వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.రైతులకు పంటల బీమా చెల్లింపులో ఇబ్బంది లేకుండా చేశామని చెప్పుకొచ్చారు. కౌలు రైతులు ఎక్కువ భూమిలో వ్యవసాయం చేస్తున్నారని.. నష్టాలు వస్తే ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. గుంటూరులో ఇవాళ(శుక్రవారం) ఆచార్య ఎన్జీ రంగా జయంతి సభ జరిగింది. ఈ సభలో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ఆచార్య ఎన్జీ రంగా 125వ జయంతితో పాటు వందేమాతరం 150 వసంతాల వేడుకలు ఒకే రోజు రావటం ఓ చరిత్ర అని అభివర్ణించారు. ఆచార్య ఎన్జీ రంగా 33 ఏళ్ల వయస్సులో ఆంధ్రా రైతాంగ ఉద్యమాన్ని నడిపించారని కొనియాడారు. 1964లో రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని పార్లమెంట్‌లో ఆచార్య ఎన్జీ రంగా పోరాడారని కీర్తించారు. ప్రాంతాలకు అతీతంగా నాలుగుచోట్ల ఎంపీగా గెలిచిన చరిత్ర ఆచార్య ఎన్జీ రంగాది అని ప్రశంసించారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ప్రముఖుల్లో ఎన్జీ రంగా ఒకరని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు.

ప్రాంతాలకు అతీతంగా నాలుగు పార్లమెంట్ స్థానాల్లో ఎంపీగా గెలిచిన అరుదైన వ్యక్తి ఎన్జీ రంగా అని ప్రశంసించారు. ఆయన స్ఫూర్తితో గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై పీహెచ్‌డీ కోసం పని చేశామని ఉద్ఘాటించారు. దేశం కోసం పిల్లలు వద్దనుకుని జీవించిన రంగా దంపతులు ఆదర్శనీయులని కొనియాడారు. తాను మొదటిసారి మంత్రి అయిన సమయంలో ఎన్జీ రంగా కూడా మంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు సీఎం చంద్రబాబు.

ఎన్డీయే ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. ప్రజల కోసం అన్నదాతలు నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. తాను ఐటీని ప్రోత్సహించి ఎందరో రైతు బిడ్డలను ఐటీ ఉద్యోగాల వైపు వెళ్లేలా చేశానని నొక్కిచెప్పారు. వ్యవసాయంలో ఖర్చులు తగ్గించి రైతన్నల ఆదాయం పెంచటంపై పరిశోధనలు జరుగుతున్నాయని వివరించారు. అన్నదాతలకు ఆదాయం పెరగాలంటే ఖర్చులు తగ్గాలి, దిగుబడి పెరగాలని సూచించారు. కూటమి ప్రభుత్వంలో ధాన్యం రైతులకు 24 గంటల్లోగా డబ్బులు జమ చేస్తున్నామని స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమం కోసం రూ.3 వేల కోట్లు ఖర్చు చేశామని గుర్తుచేశారు సీఎం చంద్రబాబు.జగన్ మోహన్ రెడ్డి హయాంలో ప్రాజెక్టుల నిర్వాహణని గాలికొదిలేశారని, కనీసం గేట్లకు గ్రీజు కూడా పెట్టలేదని ఆరోపించారు. 2014 నుంచి 2019 మధ్యలో వ్యవసాయ రంగంలో జీఎస్డీపీ 6 శాతం పైగా పెరిగిందని.. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జీఎస్డీపీ మళ్లీ పడిపోయిందని ఆక్షేపించారు. తుఫాను ప్రభావంతో పంటలు నష్టపోయిన కౌలు రైతులకు పెట్టుబడి రాయితీ ఇస్తున్నామని తెలిపారు. పంటల బీమా ప్రీమియం కూడా జగన్ ప్రభుత్వం చెల్లించలేదని ధ్వజమెత్తారు. దీంతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంలో ప్రీమియం సకాలంలో చెల్లించామని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.

## అధికారుల పనితీరుపై

# పవన్ అసంతృప్తి



**అమరావతి, నవంబర్ 07 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** పల్లె పండుగ 2.0, అడవి తల్లి బాట, జల్ జీవన్ మిషన్ పనుల పురోగతిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. అధికారుల పనులు ఆశించిన స్థాయిలో లేవని పవన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పల్లె రోడ్ల స్థితిగతులు ప్రజలకు ముందుగా తెలిసేలా 'జియో రూరల్ రోడ మేనేజ్‌మెంట్ సిస్టం'ను తీసుకురానున్నట్లు ఆయన వెల్లడించారు. రూ.2,123 కోట్ల సాస్కీ నిధులతో పల్లె పండుగ 2.0లో 4,007 కి.మీ. రహదారులు, గోకులాలు, మ్యాజిక్ డ్రైన్లు నిర్మించాలని అధికారులను సూచించారు.

# పల్లెల్లో 'పండుగ' వాతావరణం:



**అమరావతి, నవంబర్ 07 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. పల్లె రహదారుల స్థితిగతులు ప్రజలకు ఎప్పటికప్పుడు తెలిసేలా త్వరలో లిలి'జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టం'లిలిను తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ డిజిటల్ వ్యవస్థ ద్వారా గ్రామాల్లోని రహదారుల పరిస్థితి, వాటి మరమ్మతులు, నిర్మాణాల వివరాలు పారదర్శకంగా ప్రజలకు అందుబాటులో ఉంటాయి. అభివృద్ధి పనుల్లో మరింత జవాబుదారీతనం పెంచాలనే లక్ష్యంతో ఈ వ్యవస్థను రూపొందిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులు జరగాలని అధికారులను ఆదేశించారు.

గ్రామాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడం కోసం 'పల్లెపండగ 2.0' కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. ఈ కార్యక్రమం కింద ?2,123 కోట్ల సాస్కీ నిధులను వినియోగించనున్నారు. ఈ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 4,007 కిలోమీటర్ల మేర గ్రామీణ రహదారుల నిర్మాణం, గోకులాలు (పశువుల షెల్టర్లు), మ్యాజిక్ డ్రైన్ల ఏర్పాటు వంటి కీలక పనులు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నిర్మాణాల నాణ్యత విషయంలో ఏమాత్రం లోపం ఉండకూడదని, ప్రతి పనిలో అధిక నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పవన్ కళ్యాణ్ గారు అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆస్తులపై పూర్తి యాజమాన్య హక్కులు కల్పించే దిశగా స్వమిత్వ పథకం అమలు వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ పథకం ద్వారా గ్రామాల్లోని కోటి మంది లబ్ధిదారులకు ఆస్తి హక్కు (ప్రాపర్టీ) కార్డులు అందించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సర్వే పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా లక్ష్యాన్ని పూర్తి చేయాలని పవన్ కళ్యాణ్ గారు చెప్పారు. ఈ చర్య గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తమ ఆస్తులపై భద్రత, ఆర్థిక స్థిరత్వం కల్పిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

మొత్తంగా, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి సమీక్ష గ్రామీణ

2లో

## తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలకు

# 60 స్పెషల్ ట్రైన్స్



**అమరావతి, నవంబర్ 07 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** భారతదేశంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో కేరళ రాష్ట్రంలో శబరిమల ఒకటి. అయ్యప్ప స్వామి కొలువై ఉన్న శబరిమలకు దేశవిదేశాల నుంచి భక్తులు వస్తుంటారు. తెలుగు రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు శబరిమలకు వెళ్తుంటారు. ముఖ్యంగా అయ్యప్ప స్వామి ఆలయంలో జరిగే వార్షిక

2లో

# క్రికెటర్ శ్రీచరణికి ప్రభుత్వం వరాల జల్లు




**అమరావతి, నవంబర్ 07 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శనతో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించిన తెలుగమ్మాయి, క్రికెటర్ శ్రీచరణిపై ఏపీ ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది.

ఆమెకు రూ. 2.5 కోట్ల నగదు బహుమతి, గ్రూప్–1 స్థాయి ప్రభుత్వ ఉద్యోగం, సొంత జిల్లా కడపలో 1,000 చదరపు గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఏపీ సీఎంఓ ట్వీట్ చేసింది. అలాగే మంత్రి లోకేశ్ కూడా ఈ విషయమై 'ఎక్స్' వేదికగా ప్రత్యేకంగా పోస్టు పెట్టారు. "శ్రీచరణి అచంచల అంకితభావం ఆంధ్రప్రదేశ్‌ను గర్వపడేలా చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆమె అద్భుతమైన విజయాన్ని గ్రూప్–1 ప్రభుత్వ ఉద్యోగం, రూ. 2.5 కోట్ల నగదు బహుమతి, కడపలో నివాస స్థలంతో సత్కరిస్తుందని ప్రకటించడానికి సంతోషంగా ఉంది" అంటూ మంత్రి లోకేశ్ పోస్ట్ చేశారు.

# ఆలూరులో వైసీపీకి షాక్..




**అమరావతి, నవంబర్ 07 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** ఏపీలో వైసీపీ అధికారం కోల్పోయక ఆ పార్టీకి ఎన్నో ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. 11 సీట్లు మాత్రమే ఇచ్చి వైసీపీకి ప్రజలు పెద్ద షాకే ఇచ్చారు. ఇక వైసీపీ నేతలు కూడా జగన్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. సాధారణ ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమి తర్వాత నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. ఇప్పటికే జగన్‌కు అత్యంత సన్నిహితులు, ముఖ్య నేతలతో పాటు

3లో

# జగన్ ఇక మూడు రాష్ట్రాల మధ్య తిరగక తప్పదా



**అమరావతి, నవంబర్ 07 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మూడు రాష్ట్రాల పర్యటన తప్పదా.. ఆయన పదే పదే మూడు రాష్ట్రాలను సందర్శించాల్సి ఉంటుందా.. 2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైఎస్ జగన్ బెంగళూరులోని యలహంక నివాసానికి మారారు.

2లో

# తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలకు 60 స్పెషల్ ట్రైన్స్

మండల పూజ, మకర విలుక్కు పండుగ సమయంలో భక్తుల రద్దీ బాగా ఎక్కువగా ఉంటుంది. నవంబర్, డిసెంబర్, జనవరి మాసాల్లో తెలుగు రాష్ట్రాల నుంచి ఎక్కువ మంది భక్తులు శబరిమల వెళ్తారు. ఈ నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా భారీ సంఖ్యలో ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. దాదాపు రెండున్నర నెలల పాటు కొనసాగే ఈ ప్రత్యేక సేవలు.. యాత్రికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించనున్నాయి.

# పల్లెల్లో 'పండుగ' వాతావరణం:

ప్రాంతాల అభివృద్ధిలో నాణ్యత, వేగం, పారదర్శకత అనే మూడు కీలక అంశాలకు ప్రాధాన్యత ఇచ్చింది. జియో సిస్టం ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం, భారీ నిధులతో మౌలిక వసతులను మెరుగుపరచడం, స్వమిత్వ పథకంతో ఆస్తి హక్కులను బలోపేతం చేయడం వంటి చర్యలు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ముఖచిత్రాన్ని మార్చేందుకు ఉద్దేశించినవి. ప్రతి రూపాయి ప్రజలకు చేరేలా, ప్రతి పని నాణ్యతతో, వేగంతో పూర్తయ్యేలా చూడాలని ఆయన అధికారులకు గట్టిగా నొక్కి చెప్పారు.

# జగన్ ఇక మూడు రాష్ట్రాల మధ్య తిరగక తప్పదా

అక్కడే ఉంటున్నారు. పార్టీ తరుపున ఏవైనా కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉన్నా.. ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడాల్సి ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్ వస్తున్నారు జగన్. ఇక రాష్ట్రంలో పాలనా పగ్గాలు మారిన తొలినాళ్లల్లో వైసీపీ కార్యకర్తలను పరామర్శించేందుకు వైఎస్ జగన్ బెంగళూరు నుంచి వచ్చేవారు. కూటమి సర్కారుకు హనీమూన్ పీరియడ్ ముగిసిన తర్వాత సూపర్ సిక్స్ హామీల అమలుపై ప్రశ్నించేందుకు వైసీపీ ప్రతివారం ఏదో ఒక నిరసన కార్యక్రమం చేపడుతోంది. దీంతో వైఎస్ జగన్ బెంగళూరు నుంచి గన్నవరం చేరుకుని అక్కడి నుంచి తాడేపల్లి కేంద్ర కార్యాలయానికి వస్తున్నారు. అయితే ఇకపై వైఎస్ జగన్ తెలంగాణకు కూడా వెళ్లాల్సి ఉంటుందా.?

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మీద అక్రమాస్తుల కేసుల విచారణ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ కేసులో వైఎస్ జగన్‌ను 2012 మే 27న సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. అనంతరం 16 నెలల పాటు జగన్ జైలులో ఉన్నారు. సీబీఐ కోర్టు బెయిల్ మంజూరు చేయటంతో 2013 సెప్టెంబరు 24న వైఎస్ జగన్ జైలు నుంచి విడుదలయ్యారు. అప్పటి నుంచి ఆయన బెయిల్ మీద కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో విదేశీ పర్యటనలను వెళ్లాల్సిన సమయంలో కోర్టు నుంచి జగన్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే ఇటీవల పెద్ద కుమార్తెను చూడటానికి లండన్ వెళ్లిన వైఎస్ జగన్.. నాంపల్లి సీబీఐ కోర్టు నుంచి అనుమతి తీసుకుని వెళ్లారు. అయితే అనుమతి ఇచ్చే సమయంలో హైదరాబాద్ సీబీఐ కోర్టు కొన్ని షరతులు విధించింది.

లండన్ పర్యటన నుంచి తిరిగి వచ్చిన తర్వాత కోర్టులో వ్యక్తిగతంగా హాజరు కావాలని వైఎస్ జగన్?ను సీబీఐ కోర్టు ఆదేశించింది. ఇందుకోసం నవంబర్ 14 వరకూ గడువు విధించింది. అయితే వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ వైఎస్ జగన్ తాజాగా సీబీఐ కోర్టులో మెమో దాఖలు చేశారు. వ్యక్తిగతంగా తాను కోర్టు ముందు హాజరవ్వాలంటే అందుకు ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని మెమోలో జగన్ పేర్కొన్నారు. ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేయాలంటే యంత్రాంగానికి భారమని వైఎస్ జగన్ పేర్కన్నారు. కోర్టు తప్పనిసరిగా హాజరుకావాలంటే.. హాజరయ్యేందుకు తాను సిద్ధమేనని తెలిపారు. ప్రత్యామ్నాయంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యేందుకు అనుమతి ఇవ్వాలని వైఎస్ జగన్ కోరారు. అలాగే ఈ కేసులో తన తరుపున వకాల్తా న్యాయవాది హాజరయ్యేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చిన విషయాన్ని కూడా ప్రస్తావించారు.

అయితే వైఎస్ జగన్ దాఖలు చేసిన మెమో ప్రస్తుతం నాంపల్లి సీబీఐ కోర్టు పరిశీలనలో ఉంది. కోర్టు జగన్ అభ్యర్థనకు సానుకూలంగా స్పందించకపోతే.. వైఎస్ జగన్ నాంపల్లి కోర్టులో వ్యక్తిగతంగా హాజరు కావాల్సి ఉంటుంది. మరోవైపు వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసును ప్రతి శుక్రవారం సీబీఐ కోర్టు విచారిస్తున్న సంగతి తెలిసిందే. అయితే జగన్ సీఎం అయిన తర్వాత వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ అప్పట్లో హైకోర్టును ఆశ్రయించారు. ముఖ్యమంత్రిగా అధికారిక విధుల్లో పాల్గొనాల్సి ఉంటుందని.. వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. దీనికి అంగీకరించిన హైకోర్టు.. జగన్ తరుపున ఆయన న్యాయవాది హాజరు అయ్యేందుకు అనుమతి ఇచ్చింది. అయితే ఇప్పుడు వైఎస్ జగన్ విపక్షంలో ఉండటంతో.. సీబీఐ కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుటుందనేదీ చూడాల్సి ఉంది.

# దుర్గి మండల శాఖ అఖిల భారత అయ్యప్ప భక్తుల సంఘం.అధ్యక్షుడిగా బండ్ల అప్పారావు.



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి. పులిమెల మాణిక్యం.** అఖిల భారత అయ్యప్ప భక్తుల సంఘం.దుర్గి మండల శాఖ అధ్యక్షుడిగా బండ్ల అప్పారావును నియమించినట్లు అఖిల భారత అయ్యప్ప భక్తుల సంఘం జాతీయ అధ్యక్షుడు అడ్వకేట్ వాంగ్రాసి పెంచలయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షుడిగా ఎన్నికైన బండ్ల అప్పారావు మాట్లాడుతూ నిత్యం అయ్యప్ప భక్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అఖిల భారత అయ్యప్ప భక్తుల సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు తనను మండల శాఖ అధ్యక్షుడిగా నియమించిన జాతీయ అధ్యక్షుడు అడ్వకేట్ వాంగ్రాసి పెంచలయ్య కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ సరస్వతి హై స్కూల్ లో విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం.!!






**క్రైమ్ కౌంటర్ న్యూస్ పెద్దవడుగూరు, నవంబర్ 7 రిపోర్టర్ సి. రాము :**పెద్దవడుగూరు మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి హై స్కూల్ నందు విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మారుతి ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదవటం మరియు ౣనాన్ని పెంపొందించుకోవడంతో పాటుగా అందమైన చేతి వ్రాతను కలిగివుండటం కూడా చాలా ముఖ్యమని అందువల్లనే శ్రీ సరస్వతి హై స్కూల్ విద్యార్థులకు లుసిడా లో పివిఆర్ ఒంగోల్ వారిచే ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్వో కృష్ణ, ప్రధానోపాధ్యాయుడు వినయ్, పివిఆర్ ఇన్స్టిట్యూట్ నుంచి శ్రావణ్,నవీన్,భాస్కర్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# దివ్యాంగుల పిల్లలతో బర్తడే కేక్ కట్ చేయించిన.. రామ రాజు..

**గోకవరం నవంబర్ 7 క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** గోకవరం మండలం గోకవరం గ్రామంలో దొరల రామాలయం వద్ద ఉన్న భవిత దివ్యాంగుల సెంటర్లో చదువుకుంటున్న రాఘవ పుట్టినరోజు సందర్భంగా. గోకవరం జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు జనసేన నాయకులు ఎంపీపీ స్కూల్ చైర్మన్ నక్క రామరాజు రాఘవతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. భవిత దివ్యాంగుల సెంటర్లో 23 మంది పిల్లలకు స్వీట్లు, పెన్నులు, రామరాజు చేతుల మీదగా అందజేశారు. అందరిలాగే దివ్యాంగులు పిల్లలు కూడా తమ పుట్టినరోజు ఆనందంగా జరుపుకోవాలని మంచి ఉద్దేశంతో మానవతా దృక్పథంతో నక్క రామరాజు పిల్లలతో కేకును కట్ చేయించారు. పిల్లల ఆనందభావాలు, చిరునవ్వులు చూసి ప్రతి ఒక్కరి మనసు తృప్తి చెందింది. ఈ క్షణాలు మానవత్వం, ప్రేమ, సేవ అనే విలువలను ప్రతిబింబించాయి. అదేవిధంగా వందేమాతరం 150వ వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థులతో కలిసి మీడియా మిత్రులు జనసేన నాయకులు రామ సేన సభ్యులు భవిత స్కూల్ ఉపాధ్యాయలు విద్యార్థులతో కలిసి వందేమాతరం గీతాన్ని పాడి దేశభక్తులు ఉన్న ప్రేమను చాటుకున్నారు నక్కా రామరాజు మాట్లాడుతూ

%వందేమాతరం దినోత్సవం సందర్భంగా దేశానికి సేవ చేయాలనే భావం, పిల్లల పట్ల ప్రేమ, మానవత్వం కలిసిన ఈ వేడుక నిజమైన భారతీయతకు నిదర్శనం. ప్రతి ఒక్కరూ ఇలాంటి మంచి కార్యక్రమాల్లో పాల్గొంటే సమాజం మరింత అందంగా మారుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గోకవరం జనసేన పార్టీ యూత్ అధ్యక్షులు దోసపాటి సుబ్బారావు ప్రగడ ప్రభ,, జనసేన మీడియా సెల్ అధ్యక్షులు మహిపాల పాండురాజు రామసేన సభ్యులు దోసపాటి సుబ్బారావు (చిట్టి ) తాటికొండ సురేష్ , మండే గౌతమ్ ఆదం మణికంఠ అంబటి నాగు, మీడియా మిత్రులు వెంకట రామకృష్ణ మెడికల్స్





శివరామకృష్ణ, స్టూడియో బుజ్జి, గని, శ్యామ్, ఉదయ్ కుమార్,, హనుమంతు, భవిత సెంటర్ ఉపాధ్యాయులు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వందేమాతరం గీతం150 వ.వార్షికోత్సవం.



**బెల్లంకొండ )(క్రైమ్ కౌంటర్) (నాయక్ )** వందేమాతరం గీతం150వ. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని దేశభక్తి భావాలను విద్యార్థుల్లో నింపేందుకు బెల్లంకొండ ఏపీటీ డబ్ల్యూ ఆర్ఎస్ బాలుర పాఠశాల విద్యార్థులు వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు చేతిలో జాతీయ జెండాలు ప్లకార్డులతో పాఠశాల నుండి మండల విద్య వనరుల కేంద్రం వరకు ర్యాలీనిర్వహించారు. "వందేమాతరం" గీతాన్ని ఉత్సాహంగా ఆలపించారు.దేశభక్తి గీతాలు ప్రసంగాలు నిర్వహించగా విద్యార్థుల్లో దేశ ప్రేమ ఉట్టి పడింది. మండల కేంద్రంలోని పాత పంచాయితీ ఆఫీస్ వద్ద విద్యార్థులు మానవహారంగా ఏర్పడి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ-2 బాలసుందర్రావు మాట్లాడుతూ భారత స్వతంత్ర పోరాటంలో సాధారణ భారతీయులను సైతం భావోద్వేగంతో ఉర్రూతలూగించి స్వతంత్ర సమరం వైపు నడిపించి, విప్లవకారులు నవ్వుతూ ఉరికంభంల వైపు తీసుకెళ్లి,రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కూల్చివేసేందుకు స్ఫూర్తి నిచ్చిన అసాధారణమైన గేయం"వందేమాతరం"అన్నారు. ఇప్పటికీ కూడా భాష,ప్రాంతం, మతం,కులం,వర్గం వంటి అన్ని విభేదాలతో సంబంధం లేకుండా భారతీయులు అందరికీ ఉత్తేజం కలిగించే గీతం ఇదేనన్నారు. భారతమాతను ఇంతకన్నా ఘనంగా కీర్తించి సమర్పించుకునే గేయం మరొకటి లేదన్నారు.ఇది మన దేశ జాతీయ గేయం దీన్ని 1875లో నవంబర్ 7న బంకిమ్ ఛాటోపాధ్యాయే కూర్చారు.ఆయన రచించిన బెంగాలీ నవల"ఆనంద్ మాట్"లో ఈ గేయాన్ని పొందుపరచటం జరిగిందన్నారు. ఈ రోజున దేశ ప్రజలందరూ ఈ గేయాలపన జరపాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. పెదబాబు,ఎం.శివ ప్రసాద్, డి.ఈసుబ్,ఎన్.డేవిడ్ రాజు,వి. రాంబాబు,ఆర్.మల్లికార్జున టి. చంద్రశేఖర్,షేక్ జహరున్నిసా,పి. ఉషారాణి,సిహెచ్.నాగేశ్వరరావు, ఎం.శ్రీనివాసరావు,ఆర్.వి.కృష్ణ ప్రసాద్, బి.సులోచన బాయి విద్యార్థులు పాల్గొన్నారు.

# పొలం ఆక్రమిస్తున్నారని రైతు సరిపూడి రామారావు ఆవేదన



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం జలాలపురం గ్రామంలో మా తాతలనాటి నుండి వచ్చిన నా సొంత పొలం ఎకరం 48 సెంట్లు గ్రామానికి చెందిన కొంతమంది ప్రవేట్ వ్యక్తులు అధికారులతో కలిసి ఆక్రమిస్తున్నారని రైతు సరిపుడి రామారావు శుక్రవారం మీడియాకు తెలిపి ఆవేదన చెందారు . అదేమని అడిగితే మీకు దిక్కున చోట చెప్పుకోండి అని గడ్డ పలుగులు పారలతో మీదకు వస్తున్నారన్నారు . పొలం కోర్టు లో వివాదంలో ఉన్న కోర్టు జడ్జిమెంట్ ఇవ్వకముందే పెంచింగ్ వేస్తూ ఆక్రమిస్తున్నారని తన బాధను వ్యక్తపరిచారు . సంబంధిత అధికారులు స్పందించి న్యాయం చేయవలసిందిగా రైతు సరిపూడి కోరారు

# పేకాట రాయుళ్లు అరెస్ట్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్** : పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అమరావతి సిఐ అచ్చయ్య ఆధ్వర్యంలో అమరావతి గ్రామ శివారులోని విజయవాడ రోడ్డులో కృష్ణా నది సమీపాన శుక్రవారం నాలుగు గంటల సమీపంలో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు పోలీస్ స్టేషన్ సిబ్బందితో ఎస్సై రాజశేఖర్ వెళ్లి దాడి చేయగా పేకాట ఆడుతున్న పది మందిని అదుపులోకి తీసుకొని వారి దగ్గర ఉన్న 2500 రూపాయలను సీజ్ చేసి కేసు రిజిస్టర్ చేయడం జరిగింది. అమరావతి మండల పరిధిలో ఎవరైనా పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలు చేపట్టిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకొనబడును అని అమరావతి సిఐ తెలిపారు.

## క్రోసూరు మండల ఆఫీస్ లో వందేమాతర గేయం ఆలపించిన అధికారులు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** వందేమాతర గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు క్రోసూరు మండల పరిషత్ ఆవరణలో ఎంపీడీవో రవికుమార్ యు ఓ పిఆర్ డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దేశభక్తి పై మానవహారం నిర్వహించి దేశ సమగ్రత ఐక్యత వందేమాతర గేయలపాన నిర్వహించారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీలు ఏఎన్ఎంలు మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు .

## క్రోసూరు మండల ఆఫీస్ లో వందేమాతర గేయం ఆలపించిన అధికారులు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** వందేమాతర గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు క్రోసూరు మండల పరిషత్ ఆవరణలో ఎంపీడీవో రవికుమార్ యు ఓ పిఆర్ డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దేశభక్తి పై మానవహారం నిర్వహించి దేశ సమగ్రత ఐక్యత వందేమాతర గేయలపాన నిర్వహించారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీలు ఏఎన్ఎంలు మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్మ సంఘం అధ్యక్షుడిగా చప్పిడి రాము



**క్రైం కౌంటర్** కారంపూడి మండలం కమ్మ సంఘం అధ్యక్షుడిగా చప్పిడి రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. స్థానిక ఆర్ అండ్ బి బంగ్లాలో కమ్మ కుల సంఘ పెద్దలు ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేయగా అధ్యక్ష నియామకానికి చప్పిడి రాము పేరును టిడిపి రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య ప్రతిపాదించగా బోల్నీడి శ్రీనివాసరావు, లాయర్ కొంగర హరి సత్యనారాయణ, మద్దిరాల ఉమామహేశ్వరరావు, గుండాల వెంకటేశ్వర్లు, నాయుడు లక్ష్మీనారాయణ, చిరుమామిళ్ల శ్రీనివాసరావు మద్దతు తెలపడంతో రాము నియామకం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా గుట్లపల్లి వెంకటప్పయ్య, కార్యదర్శిగా ఉన్నం మల్లయ్య, కోశాధికారిగా కొండపల్లి అప్పారావు, కార్యనిర్వాహణాధికారిగా గర్నేడి రోశయ్య లతోపాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ మండలంలోని కమ్మ సేవా సమితి తరపున అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని పేద విద్యార్థులకు అండగా ఉంటామని అమ్మజనుల అభ్యున్నతికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులను అభినందించారు ఈ కార్యక్రమంలో ఉన్నం లక్ష్మీనారాయణ, మునుగోటి సత్యం, దొడ్డ వెంకటనారాయణ కోదాటి ప్రభాకర్, కందిమళ్ల లక్ష్మయ్య, పెమ్మసాని ఏడుకొండలు, సాంబశివరావు, యరపతినేని రామయ్య, నర్రా శీను, వసంత రామారావు, మాదల సత్యనారాయణ,పంగులూరి లక్ష్మయ్య, ఉన్నం ముక్కంటి మరియు కుల సంఘ పెద్దలు పాల్గొన్నారు

## మాచర్ల అర్బన్ పోలీస్ స్టేషన్ సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి



**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,మాచర్ల పట్టణ అర్బన్ పోలీస్ స్టేషన్ వర్షాల సమయంలో కారుతుండడం,పోలీస్ సిబ్బందికి నివాస క్వార్టర్స్ లేకపోవడం వంటి సమస్యలను అర్బన్ సీఐ వెంకటరమణ స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి,అర్బన్ పోలీస్ స్టేషన్ను సీఐ వెంకటరమణ, ఎస్సై అనంతకృష్ణతో కలిసి స్వయంగా సందర్శించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి,సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గారు మాట్లాడుతూ మాచర్ల అర్బన్ పోలీస్ స్టేషన్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాను.సిబ్బంది సౌకర్యాల కోసం త్వరలోనే చర్యలు తీసుకునేలా కృషి చేస్తాను," అని హామీ ఇచ్చారు.

## డిసిపి గా విధులను ప్రారంభించిన మణికంఠ చందు.!!



**క్రైమ్ కౌంటర్ న్యూస్ వైజాగ్ కు, నవంబర్ 7 రిపోర్టర్ సి. రాము :** చిత్తూరు జిల్లా ఎస్పీగా వీధులను నిర్వహిస్తున్న మణికంఠ చందు డిప్యూటేషన్ పై వైజాగ్ ఎల్ అండ్ ఓ డిసిపి వన్ గా విధులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిపి మణికంఠ చందు మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంపై ఆయా శాఖల ఉన్నతాధికారులతో చర్చ జరిగినట్లు పేర్కొన్నారు. ఈ అవకాశం లభించినందుకు ధన్యవాదములు తెలియజేశారు.

## బెన్ని బాబును సన్మానించిన గుడ్ షెపర్డ్ ఎన్జీవో యాజమాన్యం




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు క్రోసూరు న్యూస్ :** ప్రజలకు జన చైతన్య సమితి చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు మరువలేనివని గుడ్ షెఫర్డ్ ఎన్జీవో యాజమాన్యం మరియు క్రోసూరు ఎంపీడీవో జి . రవికుమార్ శుక్రవారం అన్నారు .గుడ్ షెఫర్డ్ పిల్లల హక్కుల పై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనను ప్రత్యేకంగా సన్మానించారు . ఈ సందర్భంగా బెన్ని బాబు మాట్లాడుతూ చిన్నప్పుడు నుంచి సామాజిక సేవ ఫ్యాషన్ గా ఎంచుకున్నానని సామాజిక సేవ చేయడంలో మనసుకు తృప్తిగలదని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎన్జీవో సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీలు, మహిళా పోలీసులు, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బాల హక్కులు కాపాడాలి యువతలను రక్షించాలి గుడ్ షెఫర్డ్






**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** బాల హక్కులను యువతులను రక్షించాలని గుడ్ షెఫర్డ్ ఎన్జీవో సంస్థ మరియు కోసూరు మండల పరిషత్ అధికారులతో కోఆర్డినేషన్ కార్యక్రమం శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు . ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో జి. రవికుమార్ మాట్లాడుతూ బాలహక్కులను యువతులను రక్షించవలసిన బాధ్యత సమాజంలో మనందరిపై ఉన్నదని తెలియజేశారు . ముఖ్యంగా మారుతున్న సమాజంలో మన చుట్టూ అనేకమైన అసంఘిక కార్యక్రమాలు చోటుచేసుకోవడం చూస్తున్నామని తెలిపారు . ఈ ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరూ బాలల పట్ల యువతల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని దీనిలో గుడ్ షెఫర్డ్ లాంటి పెద్ద ఎన్జీవోస్ కూడా ముందుకు రావటం చాలా అభినంద నీయమని తెలిపారు . కార్యక్రమంలో ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ జన చైతన్య సమితి సేవలను మెచ్చి అధినేత దాసరి బెన్నిబాబును శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు . ఎన్జీవో సిబ్బంది, సచివాల సిబ్బంది, మహిళా పోలీసులు, అంగన్వాడీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## వందేమాతరం గీత రచయిత బకించంద్ర చట్టర్జి చిత్ర పటానికి పూలు చల్లి నివాళులు అర్పిస్తున్న ఎంపిడిఓ సుగుణ,సిబ్బంది.



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి పులిమెల మాణిక్యం.**పల్నాడు జిల్లా,దుర్గి మండలంలోని ప్రభుత్వ,ప్రవేట్ పాఠశాలలో,ప్రభుత్వకార్యాలయం లలో,సచివాలయం లలో పంచాయతీ కార్యాలయంలలో శుక్రవారం వందేమాతరం వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఈ కార్యక్రమంను దేశ వ్యాప్తంగా అంగరంగ వైభవంగా దేశ ప్రజలు విద్యార్థులు జరుపుకున్నారు.బకించంద్ర చటర్జి వందేమాతరం గీతంను రచించి 150 సంవత్సరాలైన శుభ సందర్భంగా ఈ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ సుగుణ మాట్లాడుతూ వందేమాతరం గీతం మనలో దేశ భక్తిని ప్రేమను,గౌరవంను,జాతీయ భావాన్ని,దేశభక్తిని ప్రేరేపింపజేసిందన్నారు.ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు,యం.ఈ. ఓ.లు,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:**వినుకొండ పట్టణం నందు ఆంధ్రప్రదేశ్ ఎస్టి కమిషన్ సభ్యులు గౌరవ వెంకటప్పను విజయవాడ నుంచి అనంతపురం రోడ్డు మార్గంలో వెళ్తున్న అతన్ని గిరిజన ప్రజా సంఘాలు ఉద్యోగా సంఘాలు మరియు ట్రైబల్ రైట్ ఫోరం(%ు=ఫీ%) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడావత్ మస్తాన్ నాయక్, బిజెపి కోస్తాంధ్ర జోనల్ గిరిజన మోర్చా జోనల్ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు నాయక్ తదితరులు కలిసి పూలమాల, శాలువాతో ఘనంగా సతక్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజెసారు.

ఈ కార్యక్రమంలో మూడవత్ రవి నాయక్ ట్రైబల్ రైట్ ఫోరం(%ు=ఫీ%) పల్నాడు జిల్లా అధ్యక్షులు, రామునాయక్, కోటేశ్వరావు నాయక్,బర్మా నాయక్,దాసరియా నాయక్, కొండ నాయక్, కొండల్ నాయక్, టౌన్ టీడీపీ %ర్ ఎవశ్రీశ్రీ% అశోక్ నాయక్ పాల్గొన్నారు.

## ఆలూరులో వైసీపీకి షాక్..

ఎంపీలు, కార్పొరేటర్లు, సర్పంచ్లు, కిందస్థాయి నేతలు అనేక మంది వైసీపీకి గుడ్బై చెప్పేసి వివిధ పార్టీలలో చేరిపోయారు. వైసీపీని వీడే వారి సంఖ్య ఇంకా పెరుగుతూనే ఉంది. తాజాగా ఆలూరులో పలువురు నేతలు వైసీపీకి పెద్ద షాక్ ఇచ్చారు.ఆలూరు నియోజకవర్గంలో జడ్పీటీసీ, పలువురు సర్పంచ్లు.. వైసీపీకి రాజీనామా చేసి బీజేపీ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈరోజు (శుక్రవారం) బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్.. వారందరికీ కాషాయం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆలూరు నియోజకవర్గం నుంచి కమలమ్మ నేతృత్వంలో జడ్పిటీసీ సభ్యులు శేఖర్, పలువురు సర్పంచ్లు, వైసీపీ సీనియర్ నేతలు బీజేపీలో చేరారు. విజయవాడకు చెందిన బీసీ సంఘాల నాయకులు లాకా వెంగళరావు యాదవ్, నాగుల్ మీరా, యలమందలరావు బీజేపీ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. ఆలూరు నియోజకవర్గం నుంచి జడ్పీటీసీ, ఎంపీటీసీ, సభ్యులు, పలువురు సర్పంచ్లు, వైసీపీ సీనియర్ నాయకులు బీజేపీలో చేరడం శుభపరిణామమన్నారు. భారత్ మాతాకి జై అనే నినాదంతో పని చేసే పార్టీ బీజేపీ అని చెప్పుకొచ్చారు.

# సినిమా



## అదిరిపోయిన పోస్టర్..

సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా 29. ఇది వర్కింగ్ టైటిల్ మాత్రమే. డైరెక్టర్ రాజమౌళి మరోసారి అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తోన్న ఈ సినిమా పై పాన్ ఇండియా లెవల్లో విపరీతమైన క్రేజ్ ఉంది. ఈ సినిమాకు సంబంధించిన ప్రతి విషయంపై ఓ రేంజ్ హైప్ నెలకొంది. యాక్షన్ అడ్వెంచర్ డ్రామాగా వస్తున్న ఈ సినిమాలో గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా, మలయాళీ స్టార్ పృథ్వీరాజ్ సుకుమార్ తోపాటు హాలీవుడ్ స్టార్స్ సైతం కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్డేట్ ను అనే హ్యాష్ ట్యాగ్ తో షేర్ చేస్తున్నారు జక్కన్న. తాజాగా ఈ మూవీ నుంచి పృథ్వీరాజ్ ఫస్ట్ లుక్ పోస్టర్ రివీల్ చేశారు. ప్రస్తుతం విడుదలైన పోస్టర్ చూస్తుంటే జక్కన్న సినిమాలో పృథ్వీరాజ్ సరికొత్త పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఒక వీల్ చైర్ లో కూర్చుని రోబో సాయంతో ఒక భారీ ఫైట్ సీన్ లో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రముఖ శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ ను ప్రేరణగా తీసుకుని ఈపాత్రను డిజైన్ చేసినట్లుగా తెలుస్తోంది. పృథ్వీరాజ్ పాత్ర గురించి జక్కన్న.. “పృథ్వీతో మొదటి షాట్ చిత్రీకరించిన తర్వాత నేను అతడి దగ్గరకు వెళ్లి, మీరు నాకు తెలిసిన అత్యుత్తమ నటులలో ఒకరు అని చెప్పాను. ఈ దుష్ట, క్రూరమైన, శక్తివంతమైన విరోధి కుంభకు ప్రాణం పోయడం సృజనాత్మకంగా చాలా సంతృప్తికరంగా ఉంది. పృథ్వీకి ధన్యవాదాలు” అంటూ రాసుకొచ్చారు. ఈ సినిమా టైటిల్ తోపాటు మహేష్ బాబు ఫస్ట్ లుక్ పోస్టర్ ఈనెల 15న రిలీజ్ చేయనున్నారు. అందుకే నవంబర్ 15న రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ వేడుక నిర్వహించనున్నట్లు జక్కన్న తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జియో హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది. ఈ వేడుక కోసం ప్రియాంక చోప్రా ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్నారు.





## ఈ సమస్యలకు చూమంత్రం వేసినట్టే

ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్ స్థాయిలను మెయింటేన్ చేయడానికి, గుండె ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవడానికి జీవనశైలి మార్పులు, కొలెస్ట్రాల్ మందులు, వ్యాయామం చాలా అవసరం. వీటితో పాటు యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనాలు, అవసరమైన పోషకాలతో నిండిన హెర్బల్ టీలు కూడా సహాయపడుతాయి. ఇవి మన శరీరానికి వెచ్చదనం ఇవ్వడంతో పాటు కొలెస్ట్రాల్, రక్తపోటు నియంత్రణ, గుండె ఆరోగ్యానికి అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి.కొలెస్ట్రాల్‌ను తగ్గించే ఐదు హెర్బల్ టీస్

అల్లంటీ

అల్లంలో జింజెరాల్స్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. అల్లం టీ చెడు కొలెస్ట్రాల్‌కు వ్యతిరేకంగా ప్రభావవంతమైన నివారణగా విస్తృతంగా ఉపయోగించబడుతుంది. బ్మెడ్ సెంట్రల్‌లో ప్రచురితమైన పరిశోధన ప్రకారం, అల్లం శరీరంలో వాపును తగ్గించడానికి, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి, ఇన్సులిన్ నిరోధకతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

గ్రీన్ టీ

గ్రీన్ టీ శరీరంలోని %బాణా% కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడే కాటెచిన్స్ వంటి యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది, సైన్స్ డైరెక్ట్‌లో ప్రచురితమైన పరిశోధన ప్రకారం ఇది రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులను తగ్గిస్తుందని తేలింది. రోజుకు రెండు నుండి మూడు కప్పులు తాగడం వల్ల గుండె ఆరోగ్యానికి తోడ్పడటమే కాకుండా, వాపు తగ్గించడం ద్వారా బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది.

మందార టీ


గుండె ఆరోగ్యానికి సహజంగా తోడ్పడటానికి మందార టీ ఒక అద్భుతమైన ఎంపిక, ఇది శక్తివంతమైన హృదయనాళ ప్రయోజనాలను అందిస్తుంది. సైన్స్ డైరెక్ట్‌లో ప్రచురితమైన క్లినికల్ ట్రయల్‌లో, అధిక రక్తపోటు ఉన్న 65 మంది రోగులతో 6 వారాల పాటు ప్రతిరోజూ 3 కప్పుల మందార టీ తాగించారు. 6 వారాల తర్వాత వీరందరిలో సిస్టోలిక్ రక్తపోటు స్థాయిలు చాలా వరకు తగ్గాయి. దీని కారణంగా మందార టీలో కొలెస్ట్రాల్, రక్తపోటును తగ్గించడంలో సహాయపడే యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఉన్నాయని తెలుసుకున్నారు.

రూయిబోస్ టీ

రూయిబోస్ టీ అనేది అధిక కొలెస్ట్రాల్ సమస్యలతో బాధపడేవారికి సహజమైన, కెఫిన్ లేని యాంటీఆక్సిడెంట్లు అధికంగా కలిగి ఉన్న డ్రింక్. జర్నల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ఇన్ ఆఫ్రికాలో ప్రచురితమైన పరిశోధన ప్రకారం.. రూయిబోస్ టీ తాగిన తర్వాత రోజుకు 200-1200 %ఎశ్రీ% వరకు మోతాదుల అధ్యయనాలు, ఇది లిపిడ్ ప్రొఫైల్‌లను చాలా వరకు మెరుగుపరిచిందని గుర్తించారు.. అలాగే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను, శరీరంలో యాంటీఆక్సిడెంట్ స్థితిని తగ్గించినట్టు తెలుసుకున్నారు.

చమోమిలే టీ

చమోమిలే టీ.. ఇది విశ్రాంతి, నిద్ర నాణ్యతను ప్రోత్సహించడమే కాకుండా, ఒత్తిడిని తగ్గించడం ద్వారా పరోక్షంగా గుండెను ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయపడుతుంది. వయా మెడికా జర్నల్‌లో ప్రచురించబడిన మెటా-విశ్లేషణ ప్రకారం, చమోమిలేలోని యాంటీఆక్సిడెంట్లు, మొక్కల స్టెరాల్స్ ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో, లిపిడ్ జీవక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయని తేలింది.



## ఒక్క చుక్క కూడా పెద్ద ముప్పే..

అప్పుడప్పుడు స్నేహితులతో కలిసి ఒక గ్లాసు వైన్ లేదా వీకెండ్ డ్రింక్ ఆస్వాదించడం సాధారణం. ప్రపంచవ్యాప్తంగా 84శాతం కంటే ఎక్కువ మంది పెద్దలు మద్యం సేవిస్తున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే ఈ మితమైన అలవాటు కూడా మీ మెదడుపై శాశ్వత ప్రభావాన్ని చూపుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. క్రమం తప్పకుండా లేదా అధికంగా మద్యం సేవించడం వల్ల ఈ ప్రభావాలు మరింత తీవ్రంగా మారతాయి. భువనేశ్వర్‌లోని మణిపాల్ హాస్పిటల్‌కు చెందిన కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ అమ్లాన్ తపన్ మోహపాత్ర ఆల్కహాల్ మెదడుపై చూపే ప్రభావాల గురించి వివరంగా వివరించారు.

నాడీ వ్యవస్థపై ఆల్కహాల్ ప్రభావం

డాక్టర్ మోహపాత్ర ప్రకారం.. ఆల్కహాల్ మొత్తం నాడీ వ్యవస్థను, మెదడు, వెన్నుపాము, పరిధీయ నరాలతో సహా ప్రభావితం చేస్తుంది. ఇది మెదడు కార్యకలాపాలను నెమ్మదిస్తుంది, విశ్రాంతి లేదా తేలికపాటి మగతకు కారణమవుతుంది. మద్యం నాడీ కణాలను దెబ్బతీస్తుంది. వాటి మధ్య సంభాషణను అడ్డుకుంటుంది. కాలక్రమేణా.. ఇది జ్ఞాపకశక్తి, సమన్వయం, మానసిక స్థితి, ప్రవర్తనను ప్రభావితం చేస్తుంది.

తీవ్రమైన సమస్యలు.. అకస్మాత్తుగా వచ్చే ముప్పు

ఆల్కహాల్ సంబంధిత మెదడు సమస్యలను న్యూరాలజిస్టులు రెండు ప్రధాన గ్రూపులుగా వర్గీకరిస్తారు. అవే తీవ్రమైన, దీర్ఘకాలిక పరిస్థితులు. అధికంగా మద్యం సేవించి.. సడెన్‌గా మానేసినప్పుడు తీవ్రమైన ప్రభావాలు కనిపిస్తాయి.

వెర్నికేస్ ఎన్సెఫలోపతి: విటమిన్ లోపం వల్ల వెర్నికేస్ ఎన్సెఫలోపతి వస్తుంది. దీనివల్ల గందరగోళం, బ్యాలెన్స్ కోల్పోవడం జరుగుతుంది. దీనికి చికిత్స చేయకపోతే, కోర్సాకోఫ్ సైకోసిస్ వస్తుంది. ఇందులో మతిమరుపు, గందరగోళం, వ్యక్తిత్వ మార్పులు శాశ్వతంగా ఉంటాయి.

## కోట్లలో సంపాదిస్తున్న మహిళా క్రికెటర్లు..

నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో జరిగిన మహిళల వన్డే ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌లో సౌతాఫ్రికాను ఓడించి భారత మహిళల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. 52 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత భారత మహిళా జట్టు ఈ ఘనత సాధించడం విశేషం. ఈ విజయం కారణంగా మహిళా క్రికెటర్ల వ్యాల్యూ, వారి ఆదాయం అమాంతం పెరిగాయి. గత మూడేళ్లుగా మహిళా క్రికెటర్ల ఆదాయం గణనీయంగా పెరగడానికి ప్రధాన కారణం, భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు తీసుకున్న కీలక నిర్ణయమే. మహిళా క్రికెటర్లకు ఇప్పుడు నాలుగు ప్రధాన మార్గాల ద్వారా కోట్లలో డబ్బు ఎలా వస్తుందో తెలుసుకుందాం.బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్, యాన్యువల్ రిటైనర్ ఫీజు

భారత మహిళా క్రికెటర్ల ఆర్థిక స్థిరత్వానికి బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ ప్రధాన ఆధారం. 2022లో బీసీసీఐ తీసుకున్న సమాన వేతనం అనే చారిత్రక నిర్ణయం తర్వాత వీరి ఆదాయం అమాంతం పెరిగింది. ఈ కాంట్రాక్ట్ నిర్మాణం ప్రకారం ప్లేయర్లను వారి ప్రదర్శన, అంతర్జాతీయ క్రికెట్‌లో భాగస్వామ్యం ఆధారంగా మూడు గ్రేడ్‌లుగా వర్గీకరిస్తారు. గ్రేడ్-ఏలో ఉన్న ఆటగాళ్లకు రూ.50 లక్షలు, గ్రేడ్-బీకి రూ.30 లక్షలు, గ్రేడ్-సీకి రూ.10 లక్షల చొప్పున వార్షిక రిటైనర్ ఫీజు లభిస్తుంది. ప్రస్తుతం వైస్-కెప్టెన్ స్మృతి మంధాన, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ వంటి సీనియర్ ఆటగాళ్లు అత్యధిక రెమ్యునరేషన్ పొందే గ్రేడ్-ఏలో ఉన్నారు.

పురుష క్రికెటర్లకు సమానమైన మ్యాచ్ ఫీజు

యాన్యువల్ రిటైనర్ ఫీజుతో పాటు మహిళా క్రికెటర్లు ప్రతి మ్యాచ్‌కి పురుషుల జట్టుకు



సమానంగా మ్యాచ్ ఫీజు అందుకుంటారు. టెస్టు క్రికెట్ ఆడటానికి రూ.15 లక్షలు, ప్రతి వన్డే మ్యాచ్‌కు రూ.6 లక్షలు, ప్రతి అంతర్జాతీయ %ట%20 మ్యాచ్ కి రూ.3 లక్షలు చెల్లిస్తారు. ప్లేయింగ్ ఎలెవన్ లో ఉన్న ప్రతి క్రీడాకారిణికి పూర్తి మ్యాచ్ ఫీజు లభిస్తుంది. జట్టులో ఉండి, ఆడే అవకాశం లభించని బ్యాచ్ ప్లేయర్లకు కూడా 50% మ్యాచ్ ఫీజును చెల్లించడం బీసీసీఐ పాలసీలోని ముఖ్య అంశం. ఈ సమాన వేతన నిర్మాణం దేశీయ క్రికెట్‌కు కూడా వర్తిస్తుంది.

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ద్వారా వేలం ఆదాయం

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన మహిళా ఫ్రాంచైజీ లీగ్‌లలో ఒకటిగా ఎదిగింది. ఇది మహిళా క్రికెటర్ల ఆదాయంలో గణనీయమైన వాటాను అందిస్తుంది. డబ్ల్యూపీఎల్ వేలంలో ఆటగాళ్లకు కనీస బేస్ ప్రైజ్ రూ.10 లక్షలుగా నిర్ణయించారు. అత్యధికంగా డిమాండ్ ఉన్న క్రీడాకారిణులకు కోట్లలో ఆదాయం లభిస్తుంది. ఉదాహరణకు, స్మృతి మంధాన అత్యధికంగా రూ.3.50 కోట్ల సాలరీని, రిచా ఘోష్ రూ.2.75 కోట్లు, హర్మన్‌ప్రీత్ కౌర్ రూ.2.5 కోట్ల వరకు ప్రతి సీజన్‌లో తమ ఫ్రాంచైజీల నుంచి పొందుతున్నారు. ఈ మొత్తం వారి వార్షిక రిటైనర్ కాంట్రాక్ట్‌కు అదనం.

ఎండార్స్‌మెంట్లు, నికర విలువ

జాతీయ మరియు అంతర్జాతీయ వేదికలపై భారత మహిళా జట్టు సాధిస్తున్న విజయాల కారణంగా, క్రీడాకారిణుల మార్కెట్ వ్యాల్యూ కూడా పెరిగింది. ఇది వారికి కమర్షియల్ ఎండార్స్‌మెంట్ల రూపంలో భారీ ఆదాయాన్ని తెచ్చిపెడుతోంది. స్మృతి మంధాన, హర్మన్‌ప్రీత్ కౌర్ వంటి టాప్ క్రికెటర్లు బ్రాండ్‌లకు ప్రచారం చేస్తూ.. ఒక్కొక్కరు ప్రకటనల ద్వారా అదనంగా సుమారు రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల వరకు ఆర్జిస్తున్నారు. ఈ ఎండార్స్‌మెంట్ ఫీజులు వారి మొత్తం నికర విలువను వేగంగా పెంచుతున్నాయి, తద్వారా వారు కేవలం క్రికెట్ ఆదాయంపైనే కాకుండా, తమ కమర్షియల్ ఇమేజ్‌పైనా ఆధారపడగలుగుతున్నారు.



## గాయంతో వరల్డ్ కప్ ఫైనల్‌కు దూరం..

భారత మహిళల క్రికెట్ జట్టు ఇటీవల సౌతాఫ్రికాను ఓడించి తొలిసారిగా వన్డే ప్రపంచ కప్ 2025 టైటిల్‌ను గెలుచుకుంది. టైటిల్ గెలిచిన తర్వాత టీమ్‌లోని సభ్యులందరికీ ట్రోఫీతో పాటు మెడల్స్ అందజేశారు. అయితే జట్టులో అంతర్భాగంగా ఉండి అద్భుత ప్రదర్శన చేసినప్పటికీ యంగ్ ప్లేయర్ ప్రతికా రావల్?కు మాత్రం మెడల్ దక్కలేదు. ఐసీసీ నిబంధనల ప్రకారం.. ఫైనల్ మ్యాచ్ స్క్వాడ్‌లో ఉన్న 15 మంది ఆటగాళ్లకు మాత్రమే మెడల్ ఇవ్వాలి. ప్రతికా రావల్ గాయం కారణంగా ఫైనల్‌లో ఆడకపోవడం వల్ల ఆమెకు మెడల్ దక్కలేదు. అయితే, ఈ విషయంలో బీసీసీఐ కార్యదర్శి జై షా జోక్యం చేసుకోవడంతో ఐసీసీ తమ నిబంధనను మార్చాల్సి వచ్చింది. ఇప్పుడు ప్రతికాకు కూడా విన్నింగ్ మెడల్ అందనుంది. గత ఆదివారం నవీ ముంబైలో జరిగిన మహిళల వన్డే ప్రపంచ కప్ ఫైనల్స్ విజయం తర్వాత భారత జట్టుకు ట్రోఫీతో పాటు మెడల్స్ అందజేశారు. అయితే, ఆ సమయంలో జట్టు సభ్యురాలైన ప్రతికా రావల్‌కు మెడల్ దక్కలేదు. టోర్నమెంట్‌లో ఆడినప్పటికీ, ఫైనల్‌లో స్క్వాడ్‌లో ఉన్న 15 మంది క్రీడాకారులకు మాత్రమే మెడల్ ఇవ్వాలని ఐసీసీ నియమం ఉంది. యువ బ్యాటర్ షెఫాలీ వర్మ కేవలం రెండు మ్యాచ్‌లే ఆడినప్పటికీ, ఆమె ఫైనల్ జట్టులో భాగమైంది కాబట్టి మెడల్ అందుకుంది. దీనికి విరుద్ధంగా ప్రతికా రావల్ ప్రపంచ కప్‌లో 6 ఇన్నింగ్స్‌లలో 308 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించినప్పటికీ, బంగ్లాదేశ్‌తో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ కాలికి తీవ్ర గాయం కావడంతో ఫైనల్‌కు దూరం కావాల్సి వచ్చింది. ఈ కారణం చేత ఆమెకు మెడల్ దక్కలేదు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.